


# భైరవయ్య

# మునగపల్లె

**శాంత నడుస్తోంది. కాదు ఆమె పరిగెడుతోంది.**

**గదిలో దీపం, బయట రావిచెట్టు గాలిని విసిరినప్పుడల్లా ఊగుతోంది.**

**అది ఈ లోకంలో అశాంతిలా వుంది. ఎప్పుడో ఆ దీపం గాలి తాకిడికి వై రరిగిపోయి పడిపోతుంది.**

శాంత నడుస్తోంది.

శాంత కాళ్ళకింద ఇరవై రెండేళ్ళ జీవితం వుంది. ముళ్ళకంపలున్నాయి. ఆమె చేతి వేళ్ళమధ్య నలుగుతున్న చీరచెంగుంది.

నడుస్తున్న శాంత ఆగింది. ఆగి ఉలిక్కిపడింది. మళ్ళీ నడుస్తోంది.

దీపం ఊగుతోంది.

దీపం ఊగినప్పుడల్లా నీడ గోడలమీద పడుతోంది.

గోడలు కదులుతున్నాయి.

కదుల్తున్న గోడల్నుంచి తప్పించుకుందామని శాంత వేగంగా అడుగులేస్తోంది.

నడుస్తున్న శాంతలోంచి మెదడు పైకొచ్చింది.

శాంత ఆలోచిస్తోంది.

* * *

శాంత మునగపల్లెలో ఎలిమెంటరీ స్కూలు టీచరుగా పనిచేస్తోంది. మునగపల్లెకి రాక మునుపు రెండుమూడు ఊళ్ళలో టీచరుగా పనిచేసింది. ఏ ఊళ్ళోనూ ఎక్కువరోజు లుండలేకపోయింది. ఏ ఊళ్ళోనూ శాంత తన జీవితాన్ని శాంతంగా గడపలేకపోయింది.

"నేను మీ కంపెనీలో పనిచేయ లేను రాజీనామా ఇచ్చి వెళ్ళిపోదా మనుకుంటున్నాను" అన్నాడు ఓ రామా రావ్ బాస్ తో.

"నిజంగా వెళ్ళిపోతున్నావా లేక నన్ను ఉత్సాహపరచడానికి పుట్టినే అంటున్నావా" అన్నాడు బాసానంద.

ఏ ఊళ్ళోనూ శాంత సొంతంగా ఒక్క సంవత్సరమైనా పని చేయలేకపోయింది.

ఓ ఊళ్ళో మునసబునుంచి పారిపోయింది.

మరో ఊళ్ళో సర్పంచ్ నుంచి తప్పించు కుంది.

ఇంకో ఊరునుంచి మునగపల్లెకి అందుకే వచ్చేసింది.

ఇప్పుడిక్కడ్నుంచి ఎక్కడికెళ్ళడం ?

ఒకచోట రాబందులుంటే, మరో చోట తోడేళ్ళు, ఇంకోచోట చెదపురుగులు.

ఇక్కడ...ఇక్కడ అన్నీ కలిసి కట్ట కట్టుకుని కాపురం చేస్తున్నాయి.

మరోచోటు ఇంతకు మించింది కాక పోయినా ఇలాగే వుండదన్న హామీ శాంతకి తన మనసే ఇవ్వటంలేదు.

శాంత – గౌరవంతో భయ పడాల్సిన వాళ్ళెవరూ ఆమెకి తెలిసినంతవరకూ ప్రపంచంలో లేరు. చిన్నప్పుడెప్పుడో ఆమెకి గుర్తు లేనన్ని సంవత్సరాల క్రితమే తండ్రి పోయాడు. వంటమనిషిగా వుంటూ శాంతని చదివించింది ఆమె తల్లి. ఆవిడ తన శరీరంలో వున్న ఓపికని, శక్తిని రంగరించి వంట వండేశాక; పూర్తిగా నలిగిపోయి, ఆకారం గుర్తుపట్టలేనంతగా మారిపోయి– రిజర్వుబ్యాంకు వాళ్ళు ఎప్పుడు తగలెడతారా అని ఎదురుచూసే రూపాయి కాగితంలా వుందిప్పుడు. ఆవిడంటే శాంతకి జాలి, అమ్మ అన్న మమత తప్ప భయంలేదు.

శాంత ఆలోచిస్తున్నది తనేం చెయ్యాలా అని. ఆమెకి ఎదురుగుండా వున్నవి మూడే మూడు మార్గాలు. అంతకుమించి మరొకటి ఆలోచన పొరల్లోకికూడా రాలేదు. అందరిలా ఒక మొగుడనబడే వాడితో కలిసి జీవితాంతం బతికెయ్యాలన్న కోర్కె శాంతకు లేకపోలేదు. ఎవరూ మట్టుకు ''నేనే నీ మొగుణ్ణి'' అని ముందుకు రాలేదు. ఎవడైనా వచ్చినా పెళ్ళి తప్పించి మిగతావన్నీ చేసుకుందామన్నాడు. ''వీడే నీ మొగుడు'' అని తీసుకురావడానికి శాంతకి ఎవరూ లేరు. అయినా ఆమె ఇప్పుడు ఆలోచిస్తున్నది పెళ్ళిగురించి కాదు. ఎదురుగుండా వున్నవి మూడు ముళ్ళకంచెలు. దేని మీద తన జీవితాన్ని ఆరేసి చింపుకోవాలా అని.

శాంత ఆలోచనల అంచులమీద అప్పుడప్పుడు రామారావు తళుక్కుమని మెరుస్తున్నాడు.

రామారావు శాంత పనిచేసే స్కూల్లోనే పన్చేస్తున్నాడు. నవ్వినప్పుడల్లా బుగ్గలమీద సొట్టలుపడి అందంగా వుంటాడు. బిడియపడుతున్నట్టు మాట్లాడతాడు. ''నా జీవితాన్ని మీ జీవితంతో ఎల్లకాలం ముడేసుకునే వరాన్నివ్వండి శాంతాదేవిగారూ'' అని అన్యాపదేశంగా చాలాసార్లు అన్నాడు. ఇంతవరకూ ఆ వరం శాంత ఇవ్వలేదు. ఇచ్చే అవకాశం కూడా తక్కువ.

శాంత అడుగుపెట్టి మూడు గడియలు కాకుండానే మునగపల్లెంతా మునిగాళ్ళమీద

నిలబడి చూసింది. అప్పట్నుంచి చూస్తోనే వుంది.

ఆ ఊరు వదిలి వెళ్ళిపోదామని చాలా సార్లు అనుకుంది శాంత. కానీ ఎన్నిసార్లని? అప్పటికే పరిస్థితుల్నించి మూడుసార్లు పారిపోయి తప్పించుకుంది. ఇప్పుడు పరిగెత్తే ఓపికున్నా ఉత్సాహం చచ్చిపోయింది.

రామారావు శాంతకి నెలరోజుల్లోనే సన్నిహితంగా వచ్చాడు. ప్రతి విషయం పట్ల అనుమానాన్ని, మగాళ్ళపట్ల అపనమ్మకాన్ని పెంచుకున్న శాంత, రామారావు అందమైన జుత్తులో వేళ్ళు దువ్వాలనీ, అతని బుగ్గలమీద సొట్టల్ని నాలుక కొసతో నింపాలనీ మనసులో ఉబికిన కోర్కెల్ని బలవంతంగా అణుచుకుంది.

తాను తీసుకోబోయే నిర్ణయంమీద రామారావు రియాక్షన్ ఎలావుంటుందో అనుకుంది శాంత. ఏమనుకున్నా ప్రయోజనం లేదని ఆమెకు తెలుసు.

రామారావు అందమైన గాజు బొమ్మ. దూరంనుంచి చూసి ఆరాధించడానికే అన్నట్టు వుంటాడు. పువ్వులాంటివాడు. అతన్నికూడా రక్షించాల్సిన బాధ్యత తనదే కావచ్చు. అయినా ఇప్పుడీ ఆలోచన ఎందుకనుకుంది శాంత.

శాంత విడిచిన నిట్టూర్పు కన్నట్టు దీపం ఊగింది. టైము చూసుకుంది, ఎనిమిదిన్నర. తను తెలివిగా ప్రవర్తిస్తే జీవితం పీలికలు కాకుండా మిగులుతుంది.

శాంత మునగపల్లెలో ప్రవేశించగానే ఆ ఊరి మగతనంలో చలనం కలిగింది. శాంత రాకమునుపు రెండేళ్ళుగా ఆ ఊరి స్కూల్లో పంతులమ్మ లేదు. అదీగాక ఆ ఊరి ఆడతనంతో విసుగెత్తి ఉన్నారు జనం.

శాంత కోసం పోటీలో అభ్యర్థులు చాలా మందే వుండేవారు. మొదట సన్నకారుతో ప్రారంభమైన పోటీ మోతుబర్లు రంగంలోకి దిగడంతో క్లైమాక్సందుకుంది.

మునగపల్లె వచ్చిన మొదటి నెలరోజులూ, ఆ ఊరొచ్చినందుకు శాంత చాలా సంబరపడింది. ఆ తరవాత బాధపడటం మానేసింది.

బరిమీద మూడు ప్రాచులు మిగిలాయి.

శాంత జీవితం చుట్టూ మూడు పెనుమంటలున్నాయి.

మునగపల్లె ఎకానమీ అంతా ముగ్గురి చేతుల్లో వుంది. ఆ ముగ్గుర్నీ కాదని ఆ ఊళ్ళో ఎవడూ బలిసాకు తిన్లేదు. పరాయి ఊర్నించొచ్చిన వాడూ తిన్లేదు.

ఆ ఊరి మునసబుకి వెయ్యెకరాల మాగాణి, రెండు రైసు మిల్లులూ వున్నాయి. సగం ఊరాయన సొంతం. తొంభై శాతం జనాభా ఆయన కొనగంటి చూపుమీద ఆధారపడి వున్నవారు. ఆయన కిష్టం లేకపోతే అక్కడ్నుంచి ఎవరూ ఎమ్మెల్యేకాడు. ఆ ఊరికెవడూ సర్పంచ్ కాడు. ఆయన్ని కాదని ఎదిరించిన వాడెవడూ ఆ ఊళ్ళో కనిపించలేదు. ఆయన ఇల్లు పదెకరాల తోటలో మధ్యగా కంచుకోటలా వుంటుంది. ఆ తోటలో అన్ని రకాల చెట్లు వున్నాయి. పెద్ద పెద్ద పాములున్నాయి. నాగుబాము వారి కులదైవం. వారి ముత్తాతగారు రోజూ స్వయంగా నాగుబాముకి పాలుపోసి పూజించేవారట. అప్పట్నించే వారి వంశానికి తరగని సంపద. రోజుకి ప్రతి ఒక్కటీ పది లీటర్ల పాలు, రెండు వీశెల మాంసం తినే పన్నెండు వేటకుక్కలు వున్నాయి. ఇంకా చాలా వున్నాయి. ఆయన

కంప్యూటర్ల సహాయంతో రోగులకు చికిత్సచేసే పద్ధతిని జపానులో ప్రవేశపెట్టారు. తీవ్రమైన వ్యాధితో బాధపడే రోగులు డాక్టర్ల సహాయం లేకుండానే కంప్యూటర్ సలహాపై మందు తీసుకోవచ్చు. రోగికి గుండె పోటు వచ్చినట్టయితే కంప్యూటర్ వెంటనే ఇంజెక్షను ఇస్తుంది.

ఏకైక కులదీపకుడు, అయన్ని మించిన వాడు, ఆరడుగుల ఎత్తుండి బాదంపిస్తాలతో బలిసిన ఛాతీ కండలున్నవాడు, పాతికేళ్ళ వయసువాడు, ఆ ఊరి ఆంబోతు లాంటివాడు అయిన బుచ్చిబాబు శాంతని చూడగానే ఉన్మాదుడయ్యాడు. అప్పట్నించీ అతని దగ్గరకెళ్ళడానికి అలవాటైన వాళ్ళకి కూడా భయంగా వుంది. శాంత స్కూల్లో వున్నంత సేపూ, స్కూలు కెదురుగా వున్న మర్రిచెట్టు కింద సిగరెట్లు కాలుస్తూ వుండి పోతాడు. అతనక్కడున్నంత సేపూ ఆ ఊరి ఆడతనం ఆ వీధిలో కనపడదు. కొడుకు బాధని చూడలేని మునసబుగారు శాంతకి వార్నింగిచ్చారు ఆ రాత్రి ఏ విషయం తేలి పోవాలని. దాని అర్థం ఆ ఊరివాళ్ళకే కాదు, శాంతకి కూడా తెలుసు.

సర్పంచ్ వెంకటరెడ్డి-నలభై అయిదేళ్ళ వాడు, నల్లని విశాలమైన ఛాతీ గలవాడు, అంతకన్నా నల్లగా రంగేసుకున్న జానెడు మెలితిరిగిన మీసాలున్న వాడు, మునసబుగారి రైసు మిల్లులో వాటాలున్నవాడు, రెండు వందలయాభై ఎకరాల బంగారం వున్న వాడు, మునసబు కుడిభుజమైన వాడు, ఒక్కొక్కటి ఏడడుగుల ఎత్తు రెండువందల చదరపుటడుగులు వైశాల్యంతో అరుగులున్న పెద్ద డాబా ఇల్లు కలవాడు, మునసబు లేక పోతే మునసబంతటివాడు-శాంతని చూడగానే కొత్త యవ్వనం పొంగించుకున్నవాడై, స్కూలు విషయమై అతిగా పరిశ్రమించ సాగాడు. బుచ్చిబాబుతో పోటీ అని తెలుసున్నా, అతనికన్నా తనే ముందుగా పగ్గం వేస్తే, ఆపైన మునసబు ద్వారా బుచ్చిబాబుని మరిపించొచ్చు అనుకున్నాడు. "దాసుని తప్పు దండంతోసరి కదా" అనుకుని శాంతకి అల్టిమేటమిచ్చాడు, ఆ రాత్రికి ఏ విషయమూ తేలిపోవాలని.

ఆ ఊరి కరణం-సన్నగా రివటలా వుండి, యాభై ఏళ్ళున్నవాడు; కళ్ళతో నవ్వుతున్నాడో ఎదుటివాళ్ళ ప్రాణాలు బిగపడుతున్నాడో తెలియకుండా ప్రవర్తించ గలవాడు; ఆ ఊరి సన్నకారు రైతులకీ, కూలీ జనానికీ వాళ్ళజీవితాలనీ, అవసరమవుతే, మనసు పోతే ఆడవాళ్ళనీ మదుపు కింద పెట్టుకుని అప్పులిచ్చువాడు, అరవై ఎకరాల మాగాణీ ఆకుమళ్ళ చెరువు, లంకంత మండువా లోగిలీ వున్నవాడు, మునసబు సర్పంచ్‌లతో లావా దేవీలున్నవాడు - శాంతని చూడగానే శోభనం పెళ్ళికొడుకులా కులికాడు. అచ్చంగా తనకే కావాలన్న ఆశలేకపోయినా, కొంచెమైనా కక్కుర్తిపడకపోతే లాభం లేదని శాంతని ఆఖరు సారిగా హెచ్చరించాడు.

శాంతకి వాళ్ళముగ్గురి సందేశాల్లో విషయం బోధపడకపోలేదు. వారిని కాదని ఆ ఊరుదాటి పోవటం కూడా సాధ్యమవుతుందని ఆమెకి నమ్మకం కలగటం లేదు. తన ఎదురుగుండా వున్నవి మూడే మూడు మార్గాలు. ఎటు వెళ్ళడమా అన్నది సమస్య నాలుగో మార్గంలో పోవడానికి తన శక్తి చాలదు. ఆ శక్తి రామారావులాంటి వాడు

భూమిమీద 600 గ్రాములు తూగే వస్తువు బరువు చంద్రమండలంపై కేవలం 100 గ్రాములే.

మనకు చేరువలో ఉన్న నక్షత్రాలు సుమారు 2580000 కోటిమైళ్ళు. మనకు అత్యంత దూరంలో ఉన్న నక్షత్ర మండలం సుమారు 27000000 కోటి, కోటిమైళ్ళు ($27 \times 10^{20}$ మైళ్ళు) దూరంలో ఉన్నది.

ఇవ్వలేడు. సాహసం, తెగువ అతనికి లేక కాదు. పని సానుకూలం పరచుకోగల సామర్థ్యం లేదు. తను తెగించి రామారావు అందిస్తున్న చెయ్యి అందుకుంటే, అతని బతుకు ముక్కలవడమే కాకుండా తన బతుకు చాకలిబండవుతుంది.

శాంతకి జుత్తు పీక్కోవాలనుంది.

ఒక్కొక్క నిమిషం ఘోరంగా అరుచుకుంటూ పోతోంది.

ఆమె వేసే ఒక్కొక్క అడుగు గాల్లో పడుతోంది.

రావి చెట్టు దీపాన్ని విసురుగా ఊపుతోంది.

ఆమె కళ్ళు, కెలికిన పుళ్ళలా వున్నాయి.

ఇన్నాళ్ళుగా దేనినుంచి తను పారిపోయిందో, దాన్నే తను కౌగలించుకోవాల్సి వస్తోంది.

దూరంగా చప్పుడు.

చెట్ల కొమ్మలమధ్య గబ్బిలాల చప్పుడు

ఎండు పుల్లలమీద ఏవో కదిలితే విరిగిన చప్పుడు.

శాంత గది లోపల తన చుట్టూ పసుగత్తింది.

అలిసి గది మధ్య దీపం కింద నిలబడింది.

ఒంటరిగా రెక్కలు కత్తిరించబడ్డ పావురంలా వుంది.

తనచుట్టూ పన్నిన వల తెంచుకునే శక్తి తనకి లేకపోవడమే కాకుండా రామారావుకి కూడా లేదని తెలుసు. వాళ్ళు అనుకున్న మార్గంలో తను నడవడానికి అన్ని ఏర్పాట్లూ చెయ్యబడ్డాయని తనకి అప్పటి వరకూ తెలియదు.

శాంత కదిలింది. తలుపుతీసి చీకట్లోకి చూసింది.

*   *   *

శాంత స్కూలు వేపు నడిచివెడుతోంది.

అరుగుమీద కూర్చునున్న కరణం లేచి నిలబడ్డాడు నమ్రతగా.

స్కూలు దగ్గరే ఎదురైన సర్పంచ్ వెంకటరెడ్డి వంగి దణ్ణంపెట్టాడు.

బుచ్చిబాబు మర్రిచెట్టు దగ్గరలేడు. ఆ అవసరం లేదు.

శాంత నిర్భయంగా నడిచింది.

బలహీనుడి పెళ్ళాంకన్నా, బలవంతుడి ఉంపుడు కత్తెకి గౌరవం ఎక్కువ.

శాంత నవ్వుకుంది. *

ప్రజాతంత్ర

సంవత్సర చందా రూ. 25.00

6 నెలలకు : రూ. 13-00

వెంటనే చందాదారులుగా చేరండి